- యాప్‌లకు దూరంగా ఉండాలంటూ సూచన
- ప్రాణాలతో ఆటలాడుకోవద్దంటూ హితవు
- 1410గేమింగ్ సైట్లపై కేంద్రం నిషేధం
- నిర్వాహకులపై కఠిన చర్యలు: ఎస్పీ డి.జానకి హెచ్చరిక

మహబూబ్‌నగర్‌బ్యూరో, ఏప్రిల్2, ప్రభాతవార్త: బెట్టింగ్‌యాప్‌లపై సర్కారు సీరియస్‌గా ఉన్నది.ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌యాప్‌లు అనేక మంది ప్రాణాలు బలితీసుకుంటున్నాయి. వ్యవసనానికి అలవాటు పడిన వారుఅప్పులపాలై చివరకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి చివరకు ఆత్మహత్య చేసుకోవడంతో అతని జీవితం అర్ధాంతరంగా ముగిసింది. కుటుంబం రోడ్డు పాలైంది. ఈక్రమంలో ప్రభుత్వం మరోసారి బెట్టింగ్ యాప్‌ల పై కఠిన చర్యలకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్ ప్లాట్‌ఫార్మ్స్, బెట్టింగ్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని సర్కారు సూచిస్తున్నది. "తక్కువ సమయంలో పెద్ద మొత్తం సంపాదించాలనే ఆకాంక్షతో, యువత ఈ అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ కు బానిసలుగా మారి, ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు" అని ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఈక్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్,ప్లేకార్డ్స్,ఇతర గేమింగ్ యాప్స్ పై తెలంగాణ పోలీస్‌శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఆధునిక సాంకేతికత సాయంతో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. బెట్టింగ్ వలన యువత పెద్ద మొత్తంలో అప్పుల్లో కూరుకుపోయి మానసికంగా ఒత్తిడికి గురై, తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉందని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ హెచ్చరించారు. బెట్టింగ్ నిర్వహించేవారి కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ కఠిన నిఘా పెట్టిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ఆన్లైన్‌లో చేసే కార్యకలాపాలను గమనించాలని సూచించారు.రోజూవారి ఆచరణను గమనిస్తూ, అవసరమైన సందర్భాల్లో మార్గనిర్దేశం చేయాలన్నారు.

1410గేమింగ్ సైట్లు నిషేధం..

ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గ్యాబ్లింగ్‌కు సంబంధించిన చట్టాలను రూపొందించడం రాష్ట్రాల బాధ్యతని కేంద్రం లోక్‌సభలో స్పష్టం చేసింది. ఇటీవలె లోక్‌సభలో ఈ అంశంపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం.. ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని తేల్చిచెప్పారు. రాజ్యాంగం ప్రకారం.. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ రాష్ట్రాల జాబితా (లిస్ట్ 2) కిందకు వస్తాయని, ఈ క్రమంలో చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు ఉందన్నారు. రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి, దేశ సమాఖ్య నిర్మాణాన్ని గౌరవించాలంటూ కేంద్ర మంత్రి స్పందించారు. ఇప్పటి వరకు 1,410 ఆన్‌లైన్ గేమింగ్ సైట్‌లపై చర్యలు తీసుకున్నామని, వాటిని నిషేధించినట్లు తెలిపారు.కేంద్రప్రభుత్వం కూడా ఈదిశగా చర్యలు తీసుకుంటోందని,అయితే చట్టపరంగా తమ ప్రాంతాల్లో వాటిని నియంత్రించడం రాష్ట్రాల బాధ్యతని పేర్కొన్నారు. ఇండియన్ జస్టిస్ కోడ్ సెక్షన్ 112 కింద ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌పై చర్యలు తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

కఠిన చర్యలు ..

బెట్టింగ్ నిర్వాహకులకు హెచ్చరి క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండిబెట్టింగ్ యాప్‌లను ఉపయోగించడం ద్వారా వ్యక్తిగత సమాచారం, బ్యాంకు అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా బెట్టింగ్ కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జీవితాన్ని బెట్టింగ్‌కు బందీ చేయకండి – భవిష్యత్తును రక్షించుకోండంటూ పిలుపునిచ్చారు.

– జానకీ ధరావత్,
ఎస్పీ, మహబూబ్‌నగర్

దుఃఖాన్ని దిగమింగి పరీక్షకు హాజరైన విద్యార్థిని

విద్యార్థిని పరీక్షా కేంద్రానికి తీసుకువస్తున్న ఎంఈఓ

చిన్నచింతకుంట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : కన్నతల్లి మరణించిన దుఃఖాన్ని దిగమింగుకొని పరీక్షకు హాజరైన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని లాల్ కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పల్లమర్రి గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి అనే విద్యార్థిని పది పరీక్షలు వడ్డేమాన్ పరీక్ష కేంద్రంలో రాస్తున్నారు. భాగ్యలక్ష్మి తల్లి వెంకటమ్మ వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు. ఈ మరణాన్ని తట్టుకోలేక విద్యార్థిని చివరి సాంఘిక శాస్త్రం పరీక్షకు రాలేనని విద్యార్థిని చెప్పడంతో బుధవారం మండల విద్యాధికారి మురళీకృష్ణ, సీఆర్పీ విజయ సింహాలు విద్యార్థిని గ్రామానికి వెళ్లి మరణించిన తల్లిని పరామర్శించి చివరి పరీక్ష రాయాలని భాగ్యలక్ష్మికి ధైర్యం చెప్పి వడ్డేమాన్ పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చి పరీక్ష వ్రాయించారు. ఒకపక్క తల్లి మరణంతో ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకొని పరీక్ష రాసిన భాగ్యలక్ష్మిని పలువురు ప్రశంసిస్తున్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఎస్ఎల్‌బిసి, టన్నెల్ వద్ద సహాయక

చర్యలను పర్యవేక్షించిన మంత్రి

- ఎస్ఎల్‌బిసి, టన్నెల్ సంఘటన బాధాకరం
- మరో 15 రోజుల్లో ఎస్ఎల్‌బిసీ సహాయక చర్యలు పూర్తి
- మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం
- ఎన్ని ఇబ్బందులు వచ్చినా రెండున్నర ఏళ్లలో ఎస్ఎల్‌బిసి ద్వారా రైతులకు సాగునీరు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

ఎస్ఎల్‌బీసీ టన్నెలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 ప్రభాతవార్త: ఎస్ఎల్‌బిసి సొరంగంలో ప్రమాదం చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమనీ, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. ఎస్ఎల్‌బిసి సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు నుండి (ఫిబ్రవరి 22) నేటి వరకు (ఏప్రిల్ 2) జరుగుతున్న సహాయక చర్యలగురించి ప్రత్యేకఅధికారి శివశంకర్ లోతేటి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంత్రికి వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు నిష్ణాతులైన అధికారులు, నాగర్ కర్నూలు జిల్లా యంత్రాంగం, నిర్విరామంగా తమ సేవలను అందిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నామని, సహాయక బృందాలకు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుతూ అత్యంత ఆధునికమైన యంత్రాలతో విపత్కర పరిస్థితులలో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, నిరంతరాయంగా వస్తున్న నిమిషానికి పదివేల లీటర్ల ఊట నీటిని అత్యధిక సమర్థంగా పంపుల ద్వారా బయటకి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలను సహాయక బృందాల ద్వారా, ఆర్మీ హైడ్రా చెందిన ఎస్కవేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేపడుతూ కన్వేయర్ బెల్ట్ గుండా బయటికి పంపుతున్నట్లు, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన బృందాలు స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు, సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆనవాళ్లు తెలుసుకునేందుకు కేరళకు చెందిన కడవర్ డాగ్స్ సేవలను ఉపయోగించుకుంటున్నట్లు వివరించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంటలోని ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను సందర్శించి, ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు 15రోజుల్లో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు ద్వారా నల్గొండ ,ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని మంత్రి వెల్లడించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించిన అనంతరం వారి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయని మరో 105, 110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాళ్లు, మట్టి, బురద, కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి ఏర్పడినట్లు తెలిపారు. గడచిన 40 రోజులుగా సుమారుగా 700 800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం సుమారుగా 550560 మంది – మిగతా4లో..

అత్యాచార కేసులో 7 మంది

నిందితులు అరెస్ట్

- నిందితులకు 14 రోజుల రిమాండ్
- అత్యాచార ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్
- నిందితుల వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ

కల్వకుర్తి, ఏప్రిల్ 02 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలో ఓ వివాహిత మహిళపై జరిగిన అత్యాచార ఘటనలో 7మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో డీఎస్పీ వెంకటేశ్వర్లతో కలిసి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. మార్చి నెల 29న ఊర్కొండపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి ఓ మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకొని రాత్రికి జాగరణ చేస్తూ అక్కడే నిద్రించారు. అనంతరం తన దూరపు చుట్టమైన బంధువుతో కలిసి ఆలయానికి 100 మీటర్ల దూరంలోని గుట్ట ప్రాంతానికి బహిర్భుమికి వెళ్లారు. దీన్ని అదునుగా గమనించిన మారుపాకుల ఆంజనేయులు (25), సాధిక్ బాబా (28), వాగ్దులాస్ మణికంట (21), కార్తీక్ (20), మట్ట మహేష్‌గౌడ్ (28), హరీష్‌గౌడ్ (23), మట్ట ఆంజనేయులు గౌడ్ (24) నిందితులు వారిని అక్కడే అడ్డగించి తోడు వెళ్లిన వ్యక్తిని చితకబాది కాళ్లు, చేతులు కట్టేసి అక్కడి నుంచి 60 మీటర్ల దూరంలో గుట్ట ప్రాంతంలోకి తీసుకెళ్లి ఒకరి తర్వాత మరొకరు 7మంది అత్యాచారానికి పాల్పడ్డారు. సంఘటన వివరాలను బయటకు వెల్లడిస్తే నిందితుల యొక్క ఫోటోలు వైరల్ చేస్తామని బెదిరింపులకు గురి చేసినట్లు పోలీస్ విచారణలో బయటపడిందని ఎస్పీ తెలిపారు. మొదటగా ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేసిన బాధితురాలికి పోలీసులు అండగా నిలిచి ఫిర్యాదు సీన్వకరించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అత్యంత క్రూరంగా పాశవికంగా వ్యవహరించిన నిందితులకు అతి త్వరలో కఠిన శిక్ష అమలయ్యేలా చేస్తామన్నారు. గ్యాంగ్ రేప్ (70), 310 సెక్షన్ల క్రింద నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్‌లను, నిందితులు – మిగతా4లో..

ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం

గద్వాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన సన్నరకం బియ్యాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. బుధవారం గద్వాల్ కేంద్రంలోని 35వ, 26వ వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించి, లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు, ఉగాది పండుగ కానుకగా నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసే ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజలు దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, నాణ్యమైన సన్న బియ్యాన్ని జిల్లాలోని అర్హులైన కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా అందిస్తోందని తెలిపారు. జిల్లాలోని మొత్తం 335 రేషన్ షాపుల ద్వారా 1,62,000కి పైగా రేషన్ కార్డుదారులకు, మొత్తం 5,50,000 మందికి పైగా లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం అందజేయబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారికి నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఈ సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

మార్కెట్‌లో కిలోకు 40 విలువైన అధిక నాణ్యత గల సన్న బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈబియ్యాన్ని కుటుంబఅవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని, బ్లాక్‌మార్కెట్‌లో అమ్మకాలు చేయరాదని తెలిపారు.రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యానికి మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాల్‌కు రూ.500బోనస్ అందిస్తోందని తెలిపారు. ఈ విధంగా, రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసిన సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ఎంతటి కష్టమైనా వారి ఆకలి తీర్చాలని ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల ఆకలిని తీర్చాలని సంకల్పించి రెండు రూపాయలకు బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని, అప్పటి నుంచి ఏప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదలకు బియ్యం పంపిణీ కొనసాగిస్తూ వచ్చిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా, రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి, బియ్యంగా మార్చిడి చేసి, రేషన్ షాపుల ద్వారా పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. మార్కెట్‌లో కిలో రూ.40 విలువైన సన్న బియ్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం ప్రభుత్వ సంకల్ప బలానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు అమ్మకుండా, కేవలం తమ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. త్వరలోనే ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గద్వాల తహశీల్దార్ మల్లికార్జున్, డిసిఎస్ఓ స్వామి కుమార్, రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- బాధిత మహిళకు ప్రభుత్వ పరంగా అండగా నిలుస్తాం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 ప్రభాతవార్త: మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తో కలిసి ఊర్కొండ అత్యాచార విషయంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అత్యాచారం చేసిన నిందితులను కస్టడీలోకి తీసుకున్నామని, ఏ చట్టాలు అయితే – మిగతా4లో..

మహబూబ్‌నగర్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి

కేంద్ర మంత్రి కుమారస్వామికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వినతి

మహబూబ్‌నగర్‌బ్యూరో, ఏప్రిల్2 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లో సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఢిల్లీలో ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ కుమార్ రెడ్డి, దామోదర్‌రావుతో కలిసి వినతిపత్రం అందించారు. మహబూబ్‌నగర్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీకి అవసరమైన ముడి పదార్థాలైన సున్నపురాయి, లాటరైట్ రాయి వంటి ముడి పదార్థాలు, స్కిల్ వర్కర్స్ అందుబాటులోఉన్నారని చెప్పారు.హైదరాబాద్,రాయచూర్, గుల్బర్గావంటి ఐటీకారిడార్ ప్రాంతాలు దగ్గరలో ఉన్నాయని పేర్కొన్నారు.సిమెంట్ ఫ్యాక్టరీఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితోపాటు ఉపాధి లభించి ప్రజలఆర్థిక పరిస్థితి మెరుగు పడేందుకు అవకాశం ఉందని అన్నారు. సీసీఐ (సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా కొత్త సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనీ కోరారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను

నెరవేరుస్తున్నాం

- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం
- ఆర్థికంగా నిలదొక్కుకొని సంక్షేమానికి బాటలు వేస్తున్నాం

ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

చిన్నచింతకుంట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని నెల్లికొండి గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పేద ప్రజల కడుపు నింపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ప్రజా సంక్షేమాన్ని మరిచి అప్పటి ప్రజాప్రతినిధులు తమ ఆస్తులను పెంచుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆర్థికంగా నిలదొక్కుకుంటూనే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిహామీని నెరవేరుస్తున్నామన్నారు. గతప్రభుత్వం ఏగ్రామంలోనైనా ఒక్క ఇల్లు కట్టించారా కనీసం రేషన్ కార్డు కూడా అందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరిట కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుపేదలకు సొంతింటి కళను నెరవేరుస్తున్నామన్నారు. నెల్లికొండి గ్రామంలో 216 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి మొత్తంగా 876 రేషన్ కార్డుల ద్వారా నిరుపేదలకు సన్నబియాన్ని అందిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం విద్య ,వైద్యానికి అధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తున్నామన్నారు. మారుమూల గ్రామమైన దమగ్నాపూర్‌లోని ఎర్రగుట్ట వద్దా 25 ఎకరాలలో 200 కోట్లు వెచ్చించి అంతర్జాతీయ స్థాయిలో రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని తద్వారా నిరుపేదల కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.రేషన్ డీలర్లు సన్నబియ్యం పంపిణీలో పారదర్శకంగా పనిచేయాలని, ప్రభుత్వ నిబంధనలు మేరకు బియ్యాన్ని పంపిణీ చేయాలని ఆయన రేషన్ డీలర్లకు సూచించారు.

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం: ఎమ్మెల్యే జిఎంఆర్

డా. బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో భాగంగా బండర్ పల్లి గ్రామంలో పురవీధుల గుండా పాదయాత్ర కొనసాగించారు. నెల్లికొండి గ్రామానికి రాగానే స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని గ్రామ పురవీధుల్లో రాజ్యాంగ పుస్తకాన్ని, అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించబడ్డాయన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ రక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు వట్టెం శివకుమార్, వెంకటేష్, జానకిరామ్, కృష్ణ కుమార్ రెడ్డి గోపాల్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, సివిల్ సప్లై డిటి అమీర్‌ఖాన్, ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్‌తో పాటు ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం

సన్నబియ్యంతో అక్రమార్కులకు అడ్డుకట్ట

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : సన్న బియ్యం పంపిణీ పేదల పాలిట వరం అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని 1, 9 , 20, నెంబర్ రేషన్ దుకాణాలలో ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ. 5 వేల1 వంద73 కోట్లు అదనంగా భారం పడుతుందని, నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వనపర్తి లో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఇందుకు సంబంధించి 1లక్ష 59 వేల 353 తెల్లరేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6కేజీల చొప్పున 5లక్షల 22వేల 363 మందికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని వివరించారు.గతంలో దొడ్డుబియ్యాన్ని సరఫరాచేసే సమయ

నిరుపేదల కోసం సన్న బియ్యం పంపిణీ : ఎమ్మెల్యే

సన్న బియ్యం పంపిణీ
కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : నిరుపేదల కడుపు నింపడానికి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక రెండవ రేషన్ షాపు ఆవరణలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉగాది పండుగ నుండి రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టినట్లు ఆయన చెప్పారు. 6 గ్యారంటీల అమలు కూడా చేపడుతున్నామని ఆయన చెప్పారు. అంతకుముందు స్థానిక బస్టాండ్ ఆవరణలో తెలంగాణ పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలలో పాల్గొన్నారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంబడి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం తహశీల్దార్ సుగుణ, ఎంపీడీఓ వెంకటాచారి ,డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీకాంత్ ,పిఎసిఎస్ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, ఆధారం ప్రకాష్, క్యామరాజు కృష్ణయ్య గౌడ్ ,ఆంజనేయులు గౌడ్, మునగాల బాబు ,సాయి చరణ్ రెడ్డి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి
పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

కెటిదొడ్డి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : జోగుళాంబ గద్వాల నియోజకవర్గం కెటి దొడ్డి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతి మండల గౌడ సంఘం నాయకులు యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పోరాటా స్ఫూర్తిని కొనియాడారు, జిల్లాలో ఉన్నటువంటి గౌడ సంఘం నాయకులు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పచ్చర్ల శ్రీధర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ, నాయకులు ఆర్.ఉరుకుందు, చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, టీచర్ గోవిందు, నాసీరుద్దీన్, గోపి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందించుకోవాలి

క్రీడాకారులకు బహుమతులు
అందజేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి కోటేశ్వర్

ఆత్మకూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరూ క్రీడాభివృద్ధి ద్వారా క్రీడలతో స్నేహ భావాన్ని పెంపొందించుకోవాలని ఆత్మకూరు మండలం పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర్ రేచింతల గ్రామ సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు కొనసాగిన ఆరేపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విద్యతో పాటుగా క్రీడలను పెంపొందింపజేసేందుకు ఆయా ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను అందిపుచ్చుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఆరేపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటుగా ఐదు ఉత్తమ జట్లను ఎంపిక చేసి క్రీడా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బహుజన విప్లవకారుడికి ఘన నివాళులు

ఆత్మకూరులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి
నివాళులు అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

ఆత్మకూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగుల కోసం పోరాడిన వ్యక్తిగా పేర్కొంటూ బుధవారం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆత్మకూరు మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమానికి గౌడ సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ మొట్టమొదటి బహుజన విప్లవకారుడిగా పేరు పొందడమే కాకుండా గోల్కొండ కోటను పాలించి బడుగులకు న్యాయం చేసిన వ్యక్తిగా పేర్కొంటూ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జ్ఞాపకార్థంగా వేడుకలు నిర్వహించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తిరుపతయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, చందు గౌడ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

వెల్దండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్‌లు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని బుధవారం 4వ రేషన్ షాపు వద్ద తహసిల్దార్ కార్తీక్‌కుమార్‌తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్‌లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా ఉండకూడదని ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రజలకు సన్నబియ్యాన్ని ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. సన్న బియ్యాన్ని పేద ప్రజలు సద్వినియం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, ఎర్ర శ్రీను ముదిరాజ్, రషీద్, పుల్లయ్య, నారాయణ, హమీద్, శంకర్‌నాయక్, రమేష్, కృపానందం, శ్రీను, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు

పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి,ఏప్రిల్2 ప్రభాతవార్త: పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లెల్ల మాజీసర్పంచ్ రాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ప్రతి పేదవాడు కడుపునిండా సన్న బియ్యం తో భోజనం చేయాలనే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పేదలకు అంద జేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి,మహేందర్,మాజీ వార్డుమెంబర్స్ బాల్‌జంగయ్య,శివలతో పాటు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురవుతున్న కొత్త బావిని పునరుద్ధరిస్తాం

రాజ కుటుంబాలకు హామీ ఇచ్చిన కలెక్టర్ సంతోష్

జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న రాజా కుటుంభీకులు

గద్వాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఆక్రమణకు గురైన చారిత్రక బావిని రాజా వంశీయులు బుధవారం సందర్శించారు. జిల్లా కేంద్రంలోని పురాతన కట్టడాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజ కుటుంబాల వారసులు, కొత్త బావిని పరిరక్షించాలని, పునరుద్ధరించాలని గత రెండు నెలలుగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయన్నారు. గద్వాల పట్టణంలోని పురాతనమైన కొత్త బావినీ అలాగే అన్ని కట్టడాలను సంరక్షించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ ను గద్వాల సంస్థానాధీశులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంబి సంతోష్ సంస్థానాధీశుల కుటుంబాలతో మాట్లాడుతూ పట్టణంలోని ఇతర బావుల్ని ఎలా సంరక్షించామో అదే మాదిరిగా కొత్త బావిని కూడా సంరక్షించి పర్యాటక కేంద్రంగా మారుస్తామని హామీ ఇచ్చారాని తెలిపారు. అన్ని విధాల, అన్ని అంగులతో తిరిగి పాత పురాతన స్థితికి వారం రోజుల్లో తీసుకువస్తామని హా ఆయన ఖచ్చితమైన హామీని ఇవ్వడం జరిగింది. బావిని ఆక్రమణ చేసిన వ్యక్తులతో కూడా మాట్లాడానని వారిని కూడా ఒప్పించడం జరిగిందన్నారు. అన్ని విధాల సంరక్షిస్తామని గట్టి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజ కుటుంబాల వారసులు విక్రమ సువాసినీ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, వెంకటాద్రి రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాజ కుటుంబాల మైన మేము ఏనాడు రాజా వంశస్థులకు చెందిన ఆస్తులను, కట్టడాలను, ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయలేదన్నారు. ఏనాడో మా పెద్దలు వాటిని ప్రజల పరం చేశారన్నారు. ఆ ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని తాము ఆటంక పరచలేదన్నారు. అవి ప్రజలకు చెందాలని మేము భావిస్తున్నామన్నారు. పట్టణంలోని అనేక బావుల్ని ఇప్పటికే ఆక్రమించుకున్నారని మిగిలిన కొన్ని బావులను కూడా రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై పౌరులపై పట్టణ వాసులపై ఉందని రాబోయే తరాలకు మా పెద్దల చారిత్రక నిర్మాణాలు, చరచరాస్తిని అందించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బావి దగ్గర బావిని పూడ్చిన విధానాన్ని మట్టిని చూసి ఇంత దారుణం జరుగుతుందని అనుకోలేదన్నారు. ఈ బావిని పూడ్చడానికి వారికి ఎలా మనసు ఒప్పిందో తెలియటం లేదన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టారంటే, ఇకనైనా ప్రజలు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తం కావాలన్నారు. గద్వాల సంస్థానానికి ఉన్న అపురూపమైన బలమైన పురాతన కట్టడాలని సంరక్షించుకోవాలన్నారు. సంరక్షించుకోకపోతే చరిత్ర మనల్ని క్షమించదన్నారు. ఎవరు ఆక్రమించుకున్న వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయే స్థితి రాకూడదన్నారు. వారు తీవ్ర ఆవేదనని వ్యక్తం చేశారు. తమ పెద్దలు చేసిన గొప్ప పురాతన సంపదను కాపాడుకోలేక పోయామని, మీరైనా కాపాడమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత రెండు నెలలుగా జరుగుతున్న ఈ పరిణామం తమను ఎంతో కలిసివేసిందన్నారు. ఇక ఈ వివాదానికి ముగింపు పలకాలని అందరికీ ఆవేదనతో విన్నవించారు. ఈ మొత్తం కార్యక్రమాల్లో రాజ కుటుంబాల వెంట సీనియర్ సిటిజన్ ఫోరం, పురాతన కట్టడాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు మోహన్ రావు, అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షుడు నాగరదొడ్డి వెంకటరాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, సిపిఎం జిల్లా నాయకుడు నరసింహ, ఎస్పీ హనుమంతు, మల్దకల్ మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, ప్రజా సంఘాల నాయకుడు సాదిక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టి అభివృద్ధి చేస్తారా!

అమరచింతలోని విలేకరుల సమావేశంలో
మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య

అమరచింత, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం సాధ్యం కాకపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణలో ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధించిన భూములను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టి అభివృద్ధి చేస్తారా అని అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య ,అంజనేయులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం వారి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. హైదరాబాద్ యూనివర్సిటీ కి సంబంధించిన భూముల వేలాన్ని ఆపాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులపై విచక్షణ రహితంగా లాటి చార్జి చేయడం అన్యాయమని ఆమె అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేట భూములను తాకట్టు పెట్టితే వ్యతిరేకించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ప్రభుత్వ భూములను తాకట్టు పెడుతున్నారని ఆమె అన్నారు. గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అవినీతికి పాల్పడితే ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టి అవినీతికి పాల్పడడానికి సిద్ధమయ్యారని ఆమె అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మద్యానికి బానిస చేస్తుందని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాని ఆపకుంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, బిజెపి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు, నరాల నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు, మంగ ఆంజనేయులు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు, కురువ హరీష్, విజయ్ యాదవ్, ఉప్పరి నరసింహ, తిరుమల లడ్డు సత్తి, తిరుమల నర్సింలు, ధర్మాపురం శ్రీనివాసులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పండుగ కానుకగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ

కెటిదొడ్డి మండల కేంద్రంలో పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉచితంగా సన్నబియ్యం పంపిణీ
కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

కెటిదొడ్డి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : జోగుళాంబ గద్వాల నియోజకవర్గం బుధవారం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా పేద ప్రజల కోసం ఉగాది నాడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేద ప్రజల ఆకలిని తీర్చాలని ప్రతి ఒక్కరూ పేదవారు కూడా కడుపునిండా అన్నం తినాలని దూర దృష్టితో ఆలోచించి రేషన్ షాపు ద్వారా రెండు రూపాయలకే బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. కానీ నేడు ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా చారిత్రాత్మకమైన విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కడుపునిండ అన్నం తిని ఆరోగ్యంగా జీవించాలని ప్రభుత్వమే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి బియ్యముగా తయారుచేసి రేషన్ షాపుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపు నందు ఉన్న షాపు నందు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రతి ఇంట్లో సభ్యులకు ప్రతి ఒక్కరికి ఆరు కిలో చొప్పున కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మందికి ఈ అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. మార్కెట్లో సన్న బియ్యం కొనాలంటే 1 కిలో 40 రూపాయలు ప్రభుత్వం ఎంత కష్టమైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ముఖ్య ఉద్దేశంతో ఉచితంగా అందించడం జరుగుతుంది. ఈ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం వల్ల ప్రభుత్వ ధనాన్ని వృధా చేసినవారు అవుతారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. త్వరలోనే ప్రజలందరికీ ప్రజాపాలనలో నమోదు చేసుకున్న వారికి నూతన కొత్త రేషన్ కార్డుల మంజూరైన వారికి త్వరలోనే వారికి కూడా రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద ప్రజల ఉద్దేశించుకుని ఎంత కష్టమైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ముఖ్య లక్ష్యంతో ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గం ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

15 నెలల్లో పలు సంక్షేమ పథకాలు అమలు

సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న దృశ్యం

నవాబుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గత పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కేవలం 15 నెలల్లో జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్లు అండర్ డ్రైనేజ్ సిసి రోడ్లు సంక్షేమ పథకాలు అమలు సంపన్నుడు తినే సన్న బియ్యం పేదోడికి కూడా అందజేసే పథకం అందిస్తున్నందుకు నవాబుపేట మండల ప్రజలు ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లుగా పాలకులు ఒక తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పేదోడి గురించి ఆలోచించి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం ఉచితంగా ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. బుధవారం మాజీ డిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ మండల నాయకుల సమక్షంలో కాకుండా ఎన్మన్‌గండ్ల, కామారం, చౌదూరు, కాకరజాల, లింగంపల్లి, రేకుల చౌడపూర్ గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్నీ తెల్ల రేషన్ కార్డు దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ హరలింగం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలకంఠం కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి మండల నాయకులు వెంకటేష్ గౌడ్, బంక వెంకటయ్య ముంత నర్సింలు, హమీద్, మహేష్, బ్యాగరి నరసింహులు సిద్ధూటం వెంకటేష్, మరికంటి రాజు, చౌదూర్ గోపాల్ యాదవ్,కొల్లి నర్సింలు, శిరప సత్యం, బంక అంజన్ కుమార్, చౌదూర్ గ్రామ అధ్యక్షులు వేణు గోపాల్ యాదవ్, అమరేష్ షబీర్ చిన్నయ్య, శ్రీనివాసు యాదవ్, సీ నర్సింలు, సత్యం హైమత్, ఆసిఫ్ ఆంజనేయులు గౌడ్ కాకరజాల నాయకులు ప్రసాద్ గౌడ్, కావలి అంజి, గోవు యాది, కటిక శివాజీ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ భూముల వేలంను వెంటనే నిలిపి వేయాలి

నిరసన చేస్తున్న సీపీఎం పార్టీ నాయకులు

కల్వకుర్తి, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని భూముల వేలంను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములైన, ఏ ప్రభుత్వ భూములైన అవి ప్రజల ఆస్తులని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల దనేన్నారు. ప్రజాధనాన్ని కాపాడమని అడిగితే ఎస్ఎఫ్ఐ, సీపీఎం నాయకులని అరెస్టులు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ఈ రాష్ట్ర ప్రజలకు లేదా అని ఆయన అన్నారు. అక్రమ అరెస్టులను, అక్రమాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిలుక బాలరెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జగన్, కల్వకుర్తి విజయ్, అర్చన, సౌజన్య, మానస, రాము, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న ఆశయ సాధనకు కృషి చేద్దాం

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహగౌడ్

మక్తల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మొగల్ సామ్రాజ్యాన్ని గడగడ వణికించి తెలంగాణ అస్తిత్వానికి మారుపేరుగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు నేటితరం యువత అంతా కలిసి కృషి చేద్దామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.నర్సింహగౌడ్ అన్నారు. సర్దార్ పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా బుధవారం మక్తల్ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.నర్సింహగౌడ్ మాట్లాడుతూ రాజరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడి వారి పాలిట సింహ స్వప్నంగా నిలిచిన సర్దార్ పాపన్న జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఆయన జీవితంపై లండన్ లోని విక్టోరియా మ్యూజియంలో శాశ్వత శిలాశాసనంతో ప్రత్యేకంగా ఒక పుస్తకాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణం అన్నారు.

రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నవాబుపేట, ఏప్రిల్ 2 ,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు గత నెల మార్చ్17 నుంచి అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నిరుపేద అభ్యర్థులు ఉపాధి పొందడానికి రుణాల మంజూరుకు ఆన్లైన్లో దరఖాస్తులను దరఖాస్తు చేసిన అభ్యర్థుల ఆన్లైన్ దరఖాస్తు ఫారాలు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు రాజీవ్ యువ వికాస్ అభ్యర్థులు ఉన్నారు.

డీలర్లపై చర్యలు తీసుకోవాలి

వెల్దండ, ఏప్రిల్ ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలలో నిబంధనలు పాటించకుండా అలసత్వం వహిస్తున్న రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్ము అంజయ్య సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో డీటీ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్

సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

అమరచింతలో

మద్దూర్‌లో

అమరచింత, ఏప్రిల్2 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం అమరచింత మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ రవికుమార్ డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ తో కలిసి పేదలకు బియ్యం పంపిణీ చేశారు. రేషన్ కార్డు పొందిన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యాని పేదలు సద్వినియోగం చేసుకోవాలనిమండల తహశీల్దార్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కేజీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహంకాళి విష్ణు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, ప్రకాశం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు, పోసిరి విష్ణు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు, హనుమంతు నాయక్, మాజీ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్, ఎన్ ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు, హరీష్ నాయక్, ఎన్ఎస్‌యుఐ మఖ్తల్ నియోజకవర్గం నాయకులు రాకేష్‌గౌడ్, బాలరాజ్, ప్రభుదాస్, దేవరాజ్, కృష్ణా నాయక్,రవినాయక్, శంకర్‌బాబు, ప్రభాకర్ రెడ్డి వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మద్దూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మండల పరిధిలోని ఖాజీపురం, దోరేపల్లి గ్రామాల్లో బుధవారం పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సన్నబియ్యం కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీఎస్ఓ సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రత్యేకంగా ఈ సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ద్వారా అందించిన సన్నబియ్యాన్ని తీసుకొని వెళ్లి తినాలని లేనియెడల లబ్ధిదారులు ఎవరికైనా అమ్మిన రేషన్ కార్డులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజువు, మల్లికార్జున్, తహశీల్దార్ మహేష్ గౌడ్, ఎంపీడీఓ నరసింహారెడ్డి,ఎంపీఓ రామన్న, సివిల్ సప్లై డిటి ఆనంద్, డీలర్లు తాఖిబాబా, సంజీవరెడ్డి, వెంకటయ్య, ఆయా శాఖ అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మారమునగాల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం సన్న బియ్యం అందించడం వల్ల అదేకాక అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రక్రియ జారి భూమిలేని నిరుపేదలకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేయడం పలు సంక్షేమ పథకాల వల్ల కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీవాణి గ్రామస్తులు పాల్గొన్నారు.

మూసాపేట, ఏప్రిల్2 ప్రభాతవార్త: మండలంలోని చక్రాపూర్ గ్రామాలలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అదేశాల మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రకొండ ఆంజనేయులు గ్రామ పెద్దలు గంటల పెద్ద వెంకటయ్య, ఎల్లపు పెద్ద బాలయ్య, గ్రామ మహిళల ఆధ్వర్యంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చక్రాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందుతున్న పథకాల గురించి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని కాస్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. గ్రామంలో మొత్తం 290 కుటుంబాలకు దాదాపుగా 230 కుటుంబాలకు యూనిట్ల ఉచిత విద్యుత్, అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చక్రపుర్ డీలర్ రాజు, ఉప్పరి చిన్న మల్లయ్య, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, ఉప్పరి రమేష్, ఎల్లకు తిరుపతయ్య, భగవంతుడు, ఇస్రాంపల్లి తిరుపతయ్య, ఎల్లపు చిన్న చందయ్య, జానంపేట బాలస్వామి, గవ్వలు మహేష్, తిరుమల నరేష్, మేఘ్య నాయక్, దేవమ్మ, మోజెర్ల రామచంద్రయ్య, నందిపేట హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ, ఏప్రిల్2 ప్రభాతవార్త: పేద ప్రజలకు ప్రభుత్వం నాణ్యమైన సన్న బియ్యం అందజేస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలం తెలిపారు. బుధవారం కృష్ణా మండలంలో చౌకధర దుకాణంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు ఉన్న ప్రతి పేదవానికి సన్న బియ్యం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ బి.వెంకటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రాజప్ప గౌడ, షేక్ సర్పరాజ్, మహదేవ, పల్లె సురేష్, డీలర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు

ధన్వాడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ధన్వాడ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి పోలీస్ సిబ్బంది రమాదేవి హరీష్‌లు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, సెలవుల్లో బావులకు చెరువులకు వెళ్లకూడదన్నారు. చిన్నపిల్లలు బైకులు నడపొద్దని, దురలవాట్లకు దూరంగా ఉండాలని, ఆడపిల్లలు కూడా జాగ్రత్తగా ఉండాలని చిన్న ఏజ్‌లో మీకు ఇష్టం లేకుండా ఎవరైనా తల్లిదండ్రులు పెళ్లి చేస్తామంటే టోల్ ఫ్రీ నంబర్లు 1098, సైబర్ క్రైమ్ 1930 సేవ్ చేసుకోవాలన్నారు.

ఘనంగా పాపన్న గౌడ్ జయంతి

పెబ్బేరు, ఏప్రిల్2 ప్రభాతావార్త: పెబ్బేరు పట్టణంలో బుధవారం శుభాష్ సెంటర్ లో సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ 315 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ తొలి బహుజన వీరుడు పాపన్నగౌడ్ అని అన్నారు. పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ఎదుగాలనీ అక్కి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బస్వరాజు గౌడ్, రమేష్ గౌడ్, నర్సింహా గౌడ్, రాముగౌడ్, భీచుపల్లి గౌడ్, రాజుగౌడ్, బాలగౌడ్, కర్ణాకర్ గౌడ్, వెంకయ్య గౌడ్, మోహన్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అంతటి వేణుగోపాల్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సర్దార్ పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకల సందర్భంగా పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో రామచంద్రయ్య గౌడ్, ముంగి విజయ్, అంతటి రాజేందర్ గౌడ్, వెంకట్‌స్వామి, మారేపల్లి చంద్రగౌడ్,మారేపల్లి శంకర్ గౌడ్, అల్వాల శ్రీశైలంగౌడ్,శ్రీనివాస్ గౌడ్, నరెందర్ గౌడ్, తిరుపతయ్యగౌడ్, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి

కృష్ణ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని మండల అధికారులు అన్నారు. మండలంలోని హిందూపూర్ గ్రామములో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ ఐకెపి సమాఖ్య సంఘం ద్వారా మండల తహసిల్దార్ బి వెంకటేష్, ఎంపీడీవో జానయ్య, వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఏపీఎం బస్వరాజు మాట్లాడుతూ వడ్లు క్వింటాల్ ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2320 రూ, బి గ్రేడ్ రకానికి రూ.2300 ప్రభుత్వం కొనుగోలు చేయనుందని. వరి దాన్యంలో తేమశాతం 17 శాతం ఉండేటట్లు చూసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు గమనించి దళారులను ఆశ్రయించి వారి చేతిలో మోసపోకుండా వరి ధాన్యాన్ని తేమశాతాన్ని తగ్గించి, వరి ధాన్యాన్ని శుభ్రపరచి ప్రభుత్వ కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు ఏపీఎం కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, లక్ష్మినారాయణ గౌడ్, పల్లె సురేష్, షేక్ సర్పరాజ్, పంచాయతీ కార్యదర్శి మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కూలీలతోనే ఉపాధిహామీ పనులు చేయించాలి

◆ జిల్లా అడిషనల్ డిఆర్డీఓ రాజేశ్వరి

లింగాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులు కూలీలతోనే చేయించాలని జిల్లా అడిషనల్ డిఆర్డీఓ రాజేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని సూరపూర్,మాడాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా అడిషనల్ డిఆర్డీఓ రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులకు కూలీల సంఖ్యను పెంచాలని కోరారు. ఉపాధి పనులకు వచ్చిన వారికి మాత్రమే మాస్టర్లు వేయాలని, ఒకవేళ పనులకు రాని వారికి మాస్టర్లు వేసినట్లయితే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి పనులను కూలీలతోనే చేయించాలని, యంత్రాలతో చేయించరాదని అధికారులకు సూచించారు. భూమి లెవెలింగ్, వ్యవసాయ పొలాల్లో చెట్ల,రాళ్ళు తొలగించడం వంటి పనులు చురుకుగా చేయించాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఏపిఓ ఇమామ్ అలీ, ఈసీ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి లలిత, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పి అమరేందర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 ప్రభాతవార్త: తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20 నుంచి 26 వరకు నిర్వహించే తెలంగాణ సార్వత్రిక ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం అదనపు కలెక్టర్ పిఅమరేందర్ తన ఛాంబర్‌లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో మొత్తం ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేశామని, ఓపెన్ స్కూల్ ఎస్సెస్సీకి సంబంధించి 4 సెంటర్లలో 404 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ 4 సెంటర్లలో 736 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 1 పరీక్షా కేంద్రంలో 307 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను ఆయా మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సాధారణంగా అన్ని పరీక్షల మాదిరిగానే సార్వత్రిక పరీక్షలకు కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని, అధికారులందరూ తప్పనిసరిగా పరీక్షల నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి 26వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 నుండి 12 మధ్యాహ్నం వరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మరియు మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం విద్యార్థుల థియరీ పరీక్షల తరువాత, ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26 నుండి మే 3, 2025 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివకుమార్, ఆయా మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

◆ నాగర్‌కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్ ◆ చివరి సోషల్ పరీక్షకు 99.75 శాతం హాజరు నమోదు

పరీక్షల నిర్వహణ, తీరు వివరాలను వెల్లడిస్తున్న డీఈఓ రమేష్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించామని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న చివరి సోషల్ పరీక్షను డీఈఓ రమేష్‌కుమార్ పరిశీలించారు. అనంతరం డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ముగిశాయని డిఇఓ తెలిపారు. ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఏచిన్న ఘటన కూడా జరగకుండా జిల్లాలో జాగ్రత్తలు పాటించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులు, ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ అధికారులందరిని డీఈఓ రమేష్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు.బుధవారం జరిగినచివరి సోషల్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా నిర్వచించిన 60 పరీక్షా కేంద్రాల్లో 10,555 మంది విద్యార్థులకు గాను 10,529 మంది విద్యార్థులు నేటి సాంఘిక శాస్త్రం పరీక్షకు హాజరయ్యారని, 26మంది విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని, 99.75హాజరు శాతం నమోదయిందని డీఈఓ తెలిపారు. గత నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ బాదావత్‌సంతోష్, అదనపు కలెక్టర్ పి అమరేందర్, వివిధశాఖల అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షలు సజావుగా జరిగేలా సూచనలు అందజేశారని, వారి సూచనల మేరకు పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించడం జరిగిందని ఈ సందర్భంగా డిఇఓ తెలిపారు.

ప్రభుత్వ ఇందిరమ్మ ఇంటి నమూనా పనులు ప్రారంభించాలి

◆ జిల్లా హౌసింగ్ శాఖ పిడి కాశీనాథ్

◆ స్థలాన్ని పరిశీలించిన హౌసింగ్ శాఖ పిడి

ఇటిక్యాల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇంటి భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న పిడి

ఇటిక్యాల, ఏప్రిల్2 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు రూ.5 లక్షలతో నిర్మిస్తుండగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించే ఇందిరమ్మ ఇంటి నమూనా స్థలాన్ని జిల్లా హౌసింగ్ శాఖపిడి కాశీనాథ్ పరిశీలించారు. దాదాపు 2 నెలల క్రితం ప్రభుత్వ పరంగా నిర్మించే ఇందిరమ్మ ఇంటి నమూన భవనాన్ని నిర్మించేందుకుముగ్గు పోయగా నేటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో బుధవారం జిల్లా హౌసింగ్ శాఖ పిడి కాశీనాథ్. ఏఈ ఎంపీడీవోతో కలిసి భవనాన్ని నిర్మిం చే స్థలాన్ని పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సకాలంలో ఇందిరమ్మ ఇంటి నమూనా భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. అంతేకాక ఎవరైనా ముందుకు వచ్చి నిర్మించినట్లయితే వారికి ప్రభుత్వం నుండి రూ. 5లక్షల బిల్లు చెల్లించడం జరుగుతుందని పిడి కాశీనాథ్ చెప్పారు. ఇందిరమ్మ ఇంటి నమూనా భవనాన్ని నిర్మించేందుకు కొంతమంది ముందుకు వచ్చారు.రెండు రోజుల్లో నిర్ణయం చెప్పాలని పీడీ వారితో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, శాంతన్న, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అలంపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని తక్కశిల,మద్దూరు, ఇమాంపురం గ్రామాలలో ఎమ్మెల్యే విజయుడు బుధవారం పర్యటించారు. ఈ మేరకు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ అలంపూర్ అభివృద్ధికి ఎల్లపుడూ కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన నిరుపేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కిషోర్, రవి ప్రకాష్ గౌడ్ ,ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ

పెబ్బేరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ.5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు ధరలకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, డి.ఎస్.ఓ,ఎమ్మార్వో లక్ష్మి, ఆరే రాఘవేందర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడుకార్పాకుల వెంకట రాములు, నాయకులు వెంకటేష్ సాగర్, పురు రమణ, గంధ రంజిత్, యుగంధర్ రెడ్డి, షకీల్, అక్కమ్మ, యువజనకాంగ్రెస్ నాయకులు,పలు గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు,రేషన్ డీలర్లుగ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఊరుకొండపేట బాధితురాలికి న్యాయం చేయాలి

ఆర్డీఓ కార్యాలయ డీటీకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కల్వకుర్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ఊర్కొండ మండలంలోని ఊరుకొండపేట అత్యాచార ఘటన సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత క్రూరమైన చర్య అని ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు పేర్కొన్నారు. అత్యాచారకు గురైన బాధిత మహిళాకు న్యాయం చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయ డీటీకి వినతి పత్రం అందించారు. బాధితురాలికి ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించడంతోపాటు ఆమె ముగ్గురు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పులిజాలపరుశురాములు, చిలుకబాల్‌రెడ్డి, కిషోర్, (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవిపిఎస్ జిల్లా నాయకులు చంద్రయ్య, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు రాము, నాయకుడు పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ పూర్తయిన ఫోటోలు

వచ్చే వారంలోపు అప్లోడ్ చేయాలి

◆ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య

వనపర్తి, ఏప్రిల్2 ప్రభాతవార్త: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు పూర్తయిన వాటిని వచ్చే వారం లోపు ఫోటోలు అప్లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు. బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి గౌతమ్ అన్ని జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ యాదయ్యతో పాటు డిఆర్‌డిఓ ఉమాదేవి, హౌసింగ్ పీడీ పర్వతాలు, డిఈ విఠోబా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు పూర్తయిన వాటిని వచ్చే వారంలోపు ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేయాలని, ఈ ప్రక్రియ పూర్తయితేనే లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు వస్తాయని చెప్పారు. ఇప్పటివరకు అసలు నిర్మాణాలు ప్రారంభం కానీ మండలాల్లో వేగంగా ప్రారంభించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

చిన్నచింతకుంట, ఏప్రిల్2 ప్రభాతవార్త: పది పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా

నిందితులను కఠినంగా శిక్షించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

వర్తిస్తాయో అన్ని సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా నిందితులను రిమాండ్‌కు తరలించారని మంత్రి పేర్కొన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా జీవిత ఖైదు పడే విధంగా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమని, నాగరిక సమాజంలో పశువుల్లాగా ప్రవర్తించడం ఎవరు కూడా సహించారన్నారు. అలాంటి వారిని సమాజం పూర్తిగా బహిష్కరిస్తుందన్నారు. ముఖ్యంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వపరంగా, పోలీస్ శాఖ పరంగా సమాజంలో ఉండే ప్రతి వ్యక్తి బాధ్యతపరంగా వివరించి ఇలాంటి కామాంధుల నుంచి మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇటువంటి దుర్ఘటనను మళ్లీ జరగకుండా భక్తులు వచ్చే దేవాలయాలు, నాగర్‌కర్నూల్ ట్యాంక్‌బండ్ వంటి ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైనభద్రత ఏర్పాటు చేసిపోలీస్ పహారా చేసేవిధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీరామేశ్వర్, డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు పాల్గొన్నారు

అత్యాచార కేసులో 7 మంది నిందితులు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి భాగం..

వాడిన మొబైల్ ఫోన్ డేటా, సంఘటన స్థలం వద్ద వినియోగించిన మందు సీసాలు, నిందితురాలి బట్టలు,అన్ని రకాల ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. నిందితులలో ఇద్దరికి మాత్రమే వివాహం జరిగిందని, మిగతా వారికి వివాహాలు కాలేదన్నారు. గతంలోనే అనేక నేరాలకు పాల్పడినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామని, మరిన్ని సాక్ష్యాధారాలను స్వీకరిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఊర్కొండపేట గ్యాంగ్ రేప్ కేసు ఘటనను ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారని నిందితులపై కఠినమైన చర్యలు తీసుకునేలా డీజీపీని ఆదేశించారని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐలు నాగార్జున, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐలు మాధవరెడ్డి, కృష్ణదేవ, కురుమూర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్ఎల్‌బిసి, టన్నెల్ వద్ద సహాయక చర్యలను పర్యవేక్షించిన మంత్రి

మొదటి పేజీ తరువాయి భాగం..

అత్యాధునిక పరికరాలతోసహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్‌లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము, ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నత అధికారులు, తదితరులు. అన్ని వేళలా అందుబాటులో ఉండేలా సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. ఎస్ఎల్‌బిసి సొరంగ ప్రమాదంలో రెండు మృతదేహాలు లభ్యం కాగా వారికి మిగలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామని, ఈ ప్రమాదం నేపథ్యంలో టన్నెల్ తవ్వకం సందర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. జలయజ్ఞంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును ఇందిరమ్మ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారి డా. హరీష్, సింగరేణి వైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా అధికారి జయప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాసులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, జిఎస్ఐ అధికారులు రాజశేఖర్, కడవర్ డాగ్స్ ప్రతినిధి ప్రభాత్, జెపి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళా నుంచి విగ్రహాల వస్తువులు స్వాధీనం

లింగాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మతిస్థిమితం లేని మహిళా నుంచి విగ్రహాల వస్తువులు స్వాధీనం చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఓ మతిస్థిమితం లేని మహిళా విగ్రహాలకు వేసిన నాగుపాము పడిగెలు ఎత్తుకొనిమండలంలోని కోమటికుంట గ్రామంలోతిరుగుతుండగా గ్రామస్తులు పట్టుకున్నట్లు తెలిపారు. గ్రామస్తులసమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకునిమహిళాను విచారించగా పొంతనలేని సమాధానం చెప్పుతున్నట్లు తెలిపారు. ఆమెను వెంట తీసుకొని ఆయా గ్రామాలకు తిరిగిన సరైనా సమాచారంరాలేదని తెలిపారు.దీంతో విగ్రహాలకు వేసే తొడుగుపోయినట్లు ఎవరైనా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేపట్టి వస్తువులను (తొడుగు) అందజేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిధులు కేంద్రానివి..సోకులు రాష్ట్రానివి

■ ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షుడు నల్ల నర్సప్ప

కృష్ణ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : అత్త సొమ్ము, అల్లుడి దానం అన్న నానుడి ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సరిపోతుందని మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలాల బిజెపి అధ్యక్షుడు నల్ల నర్సప్ప కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఐదు కిలోలు బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా, ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇస్తుందని, నిధులు కేంద్రానివి, ప్లెక్సీలపై బొమ్మలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇస్తున్నట్టు రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం చేస్తుందని, మండల ప్రజలు దుష్ప్రచారాన్ని గమనించాలన్నారు.ఈ సందర్భంగా బిజెపి ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప,మీడియాతో మాట్లాడుతూ" సొమ్మొకడిది..సోకొకడిది"అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం నడుస్తుందని, పేద ప్రజలకు ఇచ్చే 6 కిలోల బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కిలో మాత్రమే ఇస్తుందని, కరోనా సమయం నుండి కేంద్ర ప్రభుత్వమే ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్లు, మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ బియ్యం పథకం కోసం కేంద్ర ప్రభుత్వం పదివేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని,కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు..చేసే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పదివేల కోట్లు భరిస్తుందని బహిరంగ సభలలో చెప్పడం సిగ్గుచేటని నల్లె నర్సప్ప మండిపడ్డారు."అత్త సొమ్ము అల్లుడు దానం "అన్న చందంగా కాంగ్రెస్ సర్కార్ ప్రచారం చేసుకుంటుందని, త్వరలోనే భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని, ప్రజలకు జరుగుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో తెలుస్తుందని అన్నారు.

4న పేట జిల్లా కేంద్రంలో జాబ్‌మేళ

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సేవా భారతి ఇన్ఫోసిస్ నిర్మాణ్ ఆధ్వర్యంలో ఈ నెల 4న నారాయణపేట జిల్లా కేంద్రం చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించినట్లు సేవా భారతి పాలమూరు విభాగ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాను నారాయణపేట జిల్లాలోని టెన్త్ క్లాస్ ,ఐటిఐ ,ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ చదువుతున్న సమానమైన అర్హతలు కలిగినటువంటి అందరు విద్యార్థులు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్ లో నాలుగవ తేదీ శుక్రవారం నాడు ఉదయం 10 గం.లకు సేవా భారతి మరియు ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడును. కార్యక్రమంలో ఫాక్స్ కాన్, ఆవిష్కరణ్, ప్రీమియర్స్ ఎనర్జీస్, బ్లింకిట్ తదితర కంపెనీలు విచ్చేయుచున్న సందర్భంగా పాల్గొను విద్యార్థులు రెసుమె ఆధార్ కార్డు , సంబంధిత విద్యార్హత క్వాలిఫైడ్ సర్టిఫికెట్లు ఫోటో మొదలగునవి తీసుకొని రావాలని వారు కోరారు. అవకాశాన్ని నిరుద్యోగులంత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బహుజన నేతలు బానిసత్వం వీడాలి

■ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కిరణ్

బిజినేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: బందూకులు పట్టి, దొరల దాష్టీకాన్ని ఎదిరించి, దొరల గడీలను స్వాధీనం చేసుకున్న చరిత్ర తెలంగాణ బహుజనులది అని బహుజన నేతలు బానిసత్వం విడాలని జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎం జె ఆర్ ఫంక్షన్ హాల్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. గంగనమోని కిరణ్ మాట్లాడుతూ దున్నే వారిదే భూమి అంటూ పోరాటాలు చేసి ధిక్కారాన్ని ప్రదర్శించిన బహుజన నాయకులు నేడు స్వరాష్ట్రంలో గతంకన్నా ఎక్కువ బానిసత్వంలో బతుకుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. బహుజనుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో బహుజనులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. పిఎసిఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసమే ప్రాణాలు అర్పించిన వీరుల గురుంచి, తమ వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబ జీవితాన్ని వదులుకొని తమ చివరి శ్వాస వరకు త్యాగపూరిత ఉద్యమాలు చేసిన మహనీయుల చరిత్ర మెజార్టీ ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు. దళిత బహుజన రాష్ట్ర నాయకులు మంగి విజయ్ మాట్లాడుతూ ఇప్పటికైనా బహుజన నేతలు బానిసత్వం వీడి స్వాభిమానంగా జీవించడానికి ప్రయత్నించాలని కోరారు. మనదేశ అసమానతల సమాజంలోని నిమ్న, బహుజన కులాలను బానిసత్వం నుంచి బయట పడేసేందుకు మహాత్మా జ్యోతిరావు పూలే తన జీవితాంతం పోరాడారు అన్నారు. 9వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కనివిని ఎరుగని రీతిలో నిర్వహించి బహుజన వర్గాల సత్తాను చూపిద్దామని బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ నాయకులు సన్నాహక సమావేశంలో ప్రసంగించారు. కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కమిటీ గౌరవ సలహాదారులు వెంకటస్వామి, రాజేందర్‌గౌడ్, మిద్దె రాములు,గంగనమోని తిరుపతయ్య, తుమ్మల అల్లోజి, నారాయణచారి , ముల్గర మహేందర్, గూట విజయ్, ఎల్ వెంకట్ ,భగవంత్ గౌడ్, సత్యశీల సాగర్, రాము నాయక్, అజీమ్, జహంగీర్, ఊర్కొండ రఘుబాబు, బంగారి పర్వతాలు, నరేందర్ గౌడ్, కరిగళ్ళ దశరథం, ఉషన్న , సట్ల కృష్ణయ్య, చిన్నయ్య ఉన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

■ సన్నం బియ్యం పంపిణీ విప్లవాత్మక కార్యక్రమం : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

■ మహబూబ్‌నగర్ పట్టణం వీరన్న పేటలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి.ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్2 ప్రభాతవార్త: ప్రభుత్వం చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రలో నిలిచి పోతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని వీరన్న పేట, కిసాన్ నగర్ (బండ్ల గేరి), చౌకధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో గత ప్రభుత్వం పేదలకు నిత్య వసర సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదని, చౌక ధర దుకాణాల్లో అన్ని సరుకులు పంపిణీ ఎత్తివేసి కేవలం దొడ్డు బియ్యానికి మాత్రమే పంపిణీ చేశారని ఆయన విమర్శించారు. పదేళ్ల గత ప్రభుత్వ పాలనలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు ప్రజా ప్రభుత్వం మరికొన్ని సరుకులు పేదలకు అందించేలా ప్రయత్నిస్తోంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఒక విప్లవాత్మక కార్యక్రమంగా నిర్వహిస్తుందని, ఎటువంటి అవకతవకలు జరగకుండా, ప్రజలకు సన్న బియ్యం పంపిణీ ఖచ్చితంగా అందించే విధంగా చర్యలుతీసుకుంటామని ఆయన చెప్పారు. రైతులు సన్న వడ్లు పండించే విధంగా వారిని ఒప్పించి, కోట్ల రూపాయలు వారికి బోనస్‌గా అందించి, ఈరోజు పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అలాగే మన పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ హాస్టల్స్‌లో, పాఠశాలలో కూడా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం మొత్తం 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉందని, 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించినట్లు ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్‌విజయేందిర బోయి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా పేదలకు సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఉగాది నుండి సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా కార్డ్ దారులకు సరఫరా చేస్తామన్న హామీ మేరకు సన్నం బియ్యం పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినట్లు,ఈ రోజు బుధవారం మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం వీరన్న పేటలో ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్ షాప్‌ల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీని చేయడం జరిగిందని, దొడ్డు బియ్యంను రక రకాలుగా వాడు కోవటం జరిగిందని తెలిపారు. పేదలకు రేషన్ షాపుల ద్వారా పోషక విలువలు గల సన్నం బియ్యం పంపిణీ పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో 506 చౌక ధర దుకాణాల ద్వారా కార్డ్ దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని కుటుంబాలకు, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. జిల్లాలో ప్రతి మండలంలో ఒక గ్రామంలో 13 వేల కొత్త కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు.దరఖాస్తు చేసుకున్న వారికి వెరిఫికేషన్ చేసి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని, కొత్త కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. జిల్లాలో 506 చౌక ధర దుకాణాల ద్వారా కొత్తగా మంజూరు చేసిన వాటిని కలుపుకొని 2 లక్షల 44 వేల 678 మంది కార్డ్‌లు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీకి 5228 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు చేసినట్లు తెలిపారు. వీరన్న పేట లో 1000 మంది కార్డ్‌దారులకు చౌకధర దుకాణం 19 ద్వారా 168 క్వింటాళ్ల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో తూకంలో గాని, నాణ్యతలో గాని ఎటువంటి ఫిర్యాదు వచ్చినా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డిఎం రవి నాయక్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోండి

■ పథకం కింద 50 వేల నుండి రూ.4 లక్షల సాయం

■ ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు ఏప్రిల్ 14 చివరి తేది

■ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి.శంకరాచారి

మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి.శంకరాచారి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి.శంకరా చారి తెలిపారు. ఈ పథకం కింద, మహబూబ్ నగర్ జిల్లాలోని మైనారిటీ నిరుద్యోగ యువత ఆన్‌లైన్ దరఖాస్తులను ఏప్రిల్ 14 లోగా సమర్పించాలని కోరారు. స్వయం ఉపాధి పథకం కింద రేషన్‌కార్డుకు ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పథకం కింద రూ.4 లక్షల వరకు సహాయం అందించ బడుతుంది. ఈ పథకం కింద, వ్యవసాయేతర రంగాల అభ్యర్థుల అర్హత వయస్సు 1జూలై 2025 వరకు 21నుండి55 సంవత్సరాలు కలిగి ఉండాలని, వ్యవసాయ అనుబంధాల రంగాలకు,21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి వార్షికాదాయం రూ.1.50 లక్షలకు మించరాదని, పట్టణ ప్రాంతాల వారి ఆదాయం రూ.2.00 లక్షలకు మించకూడదని సూచించారు. పథకం వివరాలను తెలియజేస్తూ రూ.50 వేల రూపాయల వరకు 100 సబ్సిడీ ఉంటుందని,90 సబ్సిడీ లక్ష రూపాయలకు 10 బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. 80 సబ్సిడీ 20 బ్యాంకు రుణం రూ.2 లక్షల వరకు, రూ.4 లక్షల వరకు సబ్సిడీ 70 సబ్సిడీ 30 బ్యాంకు రుణం, ఈ పథకానికి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కాస్ట్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్ తప్పనిసరి అని ప్రకటిం చామని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు. ఇచ్చిన వెబ్ పోర్టల్ ఓబిఎంఎంఎస్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉపయో గించుకోవచ్చని తెలిపారు. దర ఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించిన తర్వాత,హార్డ్ కాపీని ఎంపీడీఓ కార్యాలయంలో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాల యంలో సమర్పించాలనిఅన్నారు. మైనారి టీ ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ, నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులైన, సిద్ధంగా ఉన్న నిరుద్యోగ యువకులు తమ దరఖాస్తు లను ఏప్రిల్ 14వ తేదీలోగా హెచ్‌టిటి పిఎస్. టిజిఓఎంఎం బిఎస్.సిజిజి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో సమర్పించి ఈ సువర్ణావ కాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

■ స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రజా వాణి సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్‌ఓ రషీద్, గౌడ సంఘం నాయకులు సతీష్‌గౌడ్, గురునాథ్‌గౌడ్, శ్యాసుందర్ గౌడ్ చంద్రశేఖర్‌గౌడ్ శేఖర్‌గౌడ్, భరత్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ ,శివకుమార్ గౌడ్, క్రాంతి కుమార్ గౌడ్, అశోక్ గౌడ్, వార్డెన్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

సీసీ కెమెరాలకు రూ.లక్ష విరాళం

కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్పీ జానకి

ఎస్పీ జానకికి చెక్కు అందజేస్తున్న మద్ది యాదిరెడ్డి, అనంతరెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్2 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లో ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నేర నియంత్రణను మరింత కట్టుదిట్టం చేయడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ నిర్ణయించింది. ఈ క్రమంలో ఎంఎన్ఆర్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మద్ది అనంత రెడ్డి వీహెచ్‌పి (విశ్వ హిందూ పరిషత్) జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి కలిసి ఈ కార్యక్రమానికి తమ వంతు సహాయంగా రూ. లక్ష చెక్కును మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి అందజేశారు. సీసీ కెమెరాల ద్వారా పట్టణంలోని ముఖ్యమైన రహదారులు, ప్రధాన కూడళ్లు, జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతాలు, స్కూల్స్, కాలనీలు మొదలైన చోట్ల నిరంతర నిఘా ఉంచే అవకాశం ఉంటుందనీ ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మద్ది అనంతరెడ్డి, మద్ది యాదిరెడ్డికి ఎస్పీకృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలో భద్రతా ఏర్పాట్లకు అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు కలిసికట్టుగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు తగ్గడమే కాకుండా, ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

యువ వికాసం పథకానికి నేరుగా దరఖాస్తులు తీసుకోవాలి

◆ అదనపు కలెక్టర్ యాదయ్య

వనపర్తి టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: జిల్లాలో అర్హులైన వారి నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి నేరుగా (ఆఫ్‌లైన్లో) కూడా దరఖాస్తులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఛాంబర్‌లో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. పథకానికి సంబంధించిన ముఖ్యమైన తేదీలు, ఇతర విధివిధానాల గురించి కమిటీ సమావేశంలో చర్చించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్, పార్సి) లకు చెందిన నిరుద్యోగ యువత, ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి దరఖాస్తు గడువును ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి జిల్లాలోనిఅర్హులైన వారు నేరుగాఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేసుకునేలా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారంలను అందుబాటులో ఉంచాలన్నారు. నేరుగా కార్యాలయానికి వచ్చి అప్లై చేసిన వారి దరఖాస్తులు తదుపరి ఆన్లైన్ చేయించాలని చెప్పారు. దరఖాస్తుదారులు అప్లై చేసిన తర్వాత సంబంధిత కార్పొరేషన్ల వారీగా, వారు ఏ యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు వంటి అంశాల ఆధారంగా దరఖా